ChimataMusic.com

# శివరంజని.. నవరాగిణి..

**చిత్రం: తూర్పు పడమర (1976)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

శివరంజని.. నవరాగిణి..

వినినంతనే నా తనువులోని..

అణువణువు కరిగించే అమృత వాహిని!!

ఆ అ ఆ..

శివరంజని.. నవరాగిణి.. ఆ అ ఆ ఆ..

**చరణం 1:**

రాగాల సిగలోన సిరిమల్లివి..

సంగీత గగనాన జాబిల్లివి!!

రాగాల సిగలోన సిరిమల్లివి..

సంగీత గగనాన జాబిల్లివి!!

స్వరసుర ఝురీ తరంగానివి..

స్వరసుర ఝురీ తరంగానివి..

సరస హృదయ వీణా వాణివీ!!

శివరంజని.. నవరాగిణి.. ఆ ఆ అ ఆ..

## చరణం 2:

ఆ కనులు.. పండు వెన్నెల గనులు..

ఆ కురులు.. ఇంద్రనీలాల వనులు!!

ఆ కనులు.. పండు వెన్నెల గనులు..

ఆ కురులు.. ఇంద్రనీలాల వనులు!!

ఆ వదనం అరుణోదయ కమలం..

ఆ అధరం సుమధుర మధుకలశం!!

శివరంజని.. నవరాగిణీ.. ఆ ఆ అ ఆ..

## చరణం 3:

జనకుని కొలువున అల్లనసాగే జగన్మోహిని జానకి..

వేణుధరుని రథమారోహించిన విదుషీమణి రుక్మిణి..

రాశీకృత నవరసమయ జీవన రాగచంద్రికా..

లలిత లావణ్య భయద సౌందర్య కలిత చండికా..

రావే.. రావే నా శివరంజనీ.. మనోరంజనీ

రంజనీ.. నా రంజనీ!!

నీవే నీవే నాలో పలికే నాదానివీ..

నీవే నాదానివీ..

నా దానివి.. నీవే నాదానివీ!!